ఈవీఎంల తరలింపు అధికారుల బాధ్యతే

● కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

నల్లగొండలోని ఈవీఎంలు భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలిస్తున్న కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

సూర్యాపేట, మే 11 : లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ముగిసిన వెంటనే ఎంత రాత్రి అయిన ఈవీఎంలను నల్లగొండలోని గోదాములకు తరలించాలని, ఎక్కడా లోటుపాట్లు లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉన్నదని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అధికారులను ఆదేశించారు. శనివారం నల్లగొండలోని అనిశెట్టి దుప్పలపల్లిలో ఏర్పాటు చేసిన ఈవీఎం గోదాం స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించి జిల్లాలోని మూడు నియోజకవర్గాల ఈవీఎంలను భద్రపరిచే రూమ్‌లను క్షుణంగా తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 13న సాయంత్రం పోలింగ్ ముగిసిన తర్వాత వాటిని అర్ధరాత్రి అయినా బందోబస్తు నడుమ తరలించాలన్నారు. ప్రతి వాహనంకు జీపీఎస్ ట్రాకింగ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. స్ట్రాంగ్ రూంలో ఈవీఎంలను భద్రపరిచే సమయంలో పోటీలో ఉన్న అభ్యర్థులు, వారి ప్రతినిధులు వచ్చేలా వారికి సమాచారం అందించాలన్నారు. అనంతరం ఈవీఎంల భద్రత, సీసీ కెమెరాలను పరిశీలించారు. కార్యక్రమంలో సూర్యాపేట ఆర్‌ఓ వేణుమాధవ్, హుజూర్‌నగర్ ఆర్‌ఓ శ్రీనివాస్, కోదాడ ఆర్‌ఓ సూర్యనారాయణ పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు పటిష్ట బందోబస్తు

● ఎస్పీ రాహుల్ హెగ్డే

కేంద్ర బలగాల సిబ్బందితో ఎస్పీ రాహుల్ హెగ్డే

మేళ్లచెర్వు, మే 11 ! ఈ పుల 13న జరుగనున్న లోక్‌సభ ఎన్నికల నిర్వహణకు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎస్పీ రాహుల్ హెగ్డే తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో ఎన్నికల రోజు విధులపై కేంద్ర బలగాలు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలింగ్ విధులు నిర్వహించే అధికారులకు, పోలింగ్ సామగ్రికి రక్షణ కల్పించాలన్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ..జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 15 చెక్‌పోస్టుల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో అదనపు భద్రతా సిబ్బందిని నియమిస్తున్నట్లు ఎస్పీ వివరించారు. కార్యక్రమంలో ఏఎస్పీ నాగేశ్వర్‌రావు, కోదాడ డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి, రూరల్ సీఐ రజితారెడ్డి, స్థానిక ఎస్ఐ పరమేశ్ పాల్గొన్నారు.

ఓటును సద్వినియోగం చేసుకోవాలి

● అదనపు కలెక్టర్ లత

తుంగతుర్తి, మే 11 : ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ బీఎస్.లత అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఓటు అవగాహనపై రెవెన్యూ సిబ్బంది, యువత సహకారంతో వీధుల గుండా ర్యాలీ నిర్వహించి మాట్లాడారు.

కార్యక్రమంలో తాసీల్దార్ రమణారెడ్డి, డిప్యూటీ తాసీల్దార్ స్వప్న, ఆర్ఐ మహమూద్ అలీ, రవీందర్‌రెడ్డి, ఎన్నికల సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపునకు కార్మికులు కృషి చేయాలి

● బీఆర్‌టీయూ రాష్ట్ర నాయకుడు వై.వెంకటేశ్వర్లు

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్‌టీయూ రాష్ట్ర నాయకుడు వై.వెంకటేశ్వర్లు

బొడ్రాయిబజార్, మే 11 : దేశంలో విపత్కర పరిస్థితుల్లో రాజ్యాంగం, ప్రజాస్వామ్య పరిరక్షణకు జరుగుతున్న ఈ లోక్‌సభ ఎన్నికల్లో కార్మికులు, కర్షకులు, మేధావులు ఆలోచించి బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాల్సాని ఆవశ్యకత ఉన్నదని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బీఆర్‌టీయూ రాష్ట్ర నాయకుడు వై.వెంకటేశ్వర్లు, బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు వెంపటి గురూజీ కార్మిక లోకానికి పిలుపునిచ్చారు. శనివారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కార్మికులను గుండెల్లో పెట్టుకుని వారి కోసం అనేక సంక్షేమ పథకాలు రూపొందించిన ఘనత కేసీఆర్‌దే అని కొనియాడారు. మతతత్వంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలను అనగదొక్కే ప్రయత్నం చేస్తున్న బీజేపీ మరోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగం ప్రమాదంలో పడుతుందన్నారు. సమావేశంలో బీఆర్‌టీయూ నాయకులు ధరావత్ శివరాంనాయక్ పాల్గొన్నారు.

స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి : ఎస్పీ రాహుల్ హెగ్డే

సూర్యాపేట సిటీ, మే 11 : జిల్లాలో ఎన్నికల సజావుకు కృషి చేస్తున్నట్లు ఎస్పీ రాహుల్ హెగ్డే తెలిపారు. సమారు 3,500 మంది పోలీస్, కేంద్ర బలగాల సిబ్బంది జిల్లాలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ 11 సాయంత్రం 5 గంటలకు ప్రచార సమయం ముగిసిందని ఎవరూ కూడా ప్రచారం చేయవద్దన్నారు. సామాజిక మాధ్యమాల్లో కూడా ప్రచారం చేయవద్దన్నారు. 144 సెక్షన్ అమలులో ఉన్నట్లు తెలిపారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు 190 ఉన్నట్లు వెల్లడించారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో చేసిన 3,956 మంది బైండోవర్ కొనసాగుతుందన్నారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో 8 ఇంటర్ డిస్ట్రిక్ట్ బార్డర్ చెక్ పోస్టులు, 7 ఇంటర్ స్టేట్ బార్డర్ చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి పకడ్బందీగా తనిఖీలు చేసినట్లు వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు మొత్తం రూ.6.81 కోట్ల విలువైన సొత్తును సీజ్ చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు.

మత సామరస్యాన్ని దెబ్బ తీస్తున్న బీజేపీ

● సంయుక్త కిసాన్ మోర్చ రాష్ట్ర కన్వీనర్ పశ్య పద్మ

బొడ్రాయిబజార్, మే 11 : బీజేపీ నేతృత్వం వహిస్తున్న ఎన్డీఏ పాలనలో దేశంలో అసమానతలు దారుణంగా పెరిగాయని ఒక్క శాతం కోటీశ్వరుల చేతిలో 40.5 శాతం దేశ సంపద పేరుకుపోయిందని 50 శాతం అట్టడుగు ప్రజలకు కేవలం దేశ సంపదలో 3 శాతం మాత్రమే ఉన్నదని ఇంత దారుణంగా అసమానతలు పెరిగేందుకు బీజేపీ ప్రధాన కారణమని సంయుక్త కిసాన్ మోర్చ రాష్ట్ర కన్వీనర్ పశ్య పద్మ అన్నారు. శనివారం స్థానిక ధర్మభిక్షం భవన్‌లో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమె మాట్లాడారు. నిరుద్యోగ సమస్య అధికమై ధరలు పెరగడానికి ఎన్డీఏ కూటమి ఆర్థిక విధానాలే కారణమని దుయ్యబట్టారు. కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేస్తూ వారి ప్రయోజనాలకు కొమ్ము కాస్తున్న బీజేపీ అభ్యర్థులను చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. ఎస్‌కేఎం జిల్లా కన్వీనర్లు దొడ్డ వెంకటయ్య, మండారి డేవిడ్‌కుమార్, దండ వెంకట్‌రెడ్డి, ఎస్‌కే.సయ్యద్ అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి కొప్పోజు సూర్యనారాయణ, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కంబాల శ్రీనివాస్, రైతు సంఘం జిల్లా నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వర్ రావు, బొడ్డు శంకర్, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు కోటయ్య, సీపీఐఎంఎల్ మాస్‌లైన్ నాయకుడు ఎర్ర అఖిల్, సీపీఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ ప్రాంతీయ కార్యదర్శి నిమ్మల ప్రభాకర్, బచ్చలకూరి రామ్‌చరణ్, ఏఐకేఎంస్ నాయకులు కూనుకుంట్ల సైదులు, వేల్పుల వెంకన్న, సింహాద్రి, నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీకి ఓటు వేస్తే కరువు కాటకాలే..

24 గంటల కరెంటు ఇవ్వలేని దద్దమ్మలకు ఓటెందుకెయ్యాలి

బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

నకిరేకల్ రోడ్ షోలో మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

నకిరేకల్, మే 11 : కాంగ్రెస్, బీజేపీకి ఓటు వేస్తే 2014కు ముందున్న కరువు కాటకాలు పునరావృతమవుతాయని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. 24 గంటల కరెంటు, మంచినీళ్లు ఇవ్వలేని చేతగాని దద్దమ్మలకు ఓటెందుకెయ్యాలని ప్రజలు ఆలోచన చేయాలని సూచించారు. బీఆర్ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను గెలిపించాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో శనివారం నకిరేకల్ పట్టణంలో కనకదుర్గ గుడి నుంచి మెయిన్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ దొంగ హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెసోళ్లకు ఎందుకు ఓటెయ్యాలని ప్రశ్నించారు. మహిళలకు రూ.2500 ఇచ్చారా..? రైతు బంధు రూ.15వేలు వచ్చినయా? వడ్లకు రూ.500 బోనస్ ఇచ్చారా? రూ.2 లక్షల రుణమాఫీ చేశారా? కల్యాణలక్ష్మి డబ్బుతోపాటు తులం బంగారం ఇచ్చారా? అని ప్రజలను అడిగారు. అడగకపోయినా అన్నం పెట్టిన పెద్ద కొడుకు లాంటి కేసీఆర్‌ను వదిలి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారని, రేవంత్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నదని అన్నారు. అబీజేపీకి ఓటు వేస్తే గోదావరి నీళ్లు తెలంగాణలో పారవని, రాష్ట్రం ఎడారిగా మారడం ఖాయమని పేర్కొన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి క్యామ మల్లేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తే ఢిల్లీలో ఆయన గళం విప్పుతారని చెప్పారు. కాంగ్రెస్ మోసాలను గుర్తించి బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చెరుకు సుధాకర్, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

నకిరేకల్ రోడ్‌షోలో మాట్లాడుతున్న మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, పక్కన ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి, బీఆర్ఎస్ నేత చెరుకు సుధాకర్

బీఆర్ఎస్‌తోనే పేదలకు మేలు

● ఇంటింటి ప్రచారంలో ఆ పార్టీ నాయకులు

హుజూర్‌నగర్, మే 11 : బీఆర్ఎస్ పార్టీతోనే పేద ప్రజలకు మేలు జరుగుతుందని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం పట్టణంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. నియోజకవర్గంలో బీఆర్ఎస్ ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలు తీవ్ర వ్యతిరేకంగా ఉన్నట్లు చెప్పారు. నియోజకవర్గంలో భారీ మెజార్టీతో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బెల్లకొండ అమర్, జక్కుల నాగేశ్వర్‌రావు, కేఎల్ఎన్ రావు, కోలా శ్రీనివాస్, మలిదశ ఉద్యమకారులు నగేశ్, దొడ్డా నరసింహారావు, ములకలపల్లి రాంబాబు, కోలా శ్రీనివాస్, చంద్రమౌళి, అంజి పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చివ్వెంల : మోదినోపురం ప్రచారంలో పాల్గొన్న మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సైదులు

కాంగ్రెస్ హమీలన్నీ బూటకమే

ఆత్మకూర్.ఎస్ : అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ బూటకమేనని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు మర్ల చంద్రారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తూడి నర్సింహారావు అన్నారు. మండల పరిధిలోని నెమ్మికల్ గ్రామంలో బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కొణతం సత్యనారాయణరెడ్డి, ముద్దం కృష్ణారెడ్డి, ఎంపీటీసీ ఎడవెల్లి ముత్తయ్య, మిర్యాల వెంకట్‌రెడ్డి, బోళ్ల వెంకట్‌రెడ్డి, ఎడవల్లి చిన్న ముత్తయ్య, బ్రహ్మం పాల్గొన్నారు.

చివ్వెంల : బీఆర్ఎస్ నల్లగొండ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఊట్కూరి సైదులు కోరారు. మండలంలోని మోదినోపురంలో నిర్వహించిన ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అబద్దపు హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. మాజీ సర్పంచులు కొండా కాశయ్య, కన్నం భిక్షం, జిల్లా నాయకులు కన్నం కృష్ణ, ముకుంద, ప్రసాద్, బాలాజీ, వెంకన్న, గోపి పాల్గొన్నారు.

మన బతుకులు మారాలంటే కారు గుర్తుకు ఓటేయాలి : పీఏసీఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి

పెన్‌పహాడ్, మే 11 : మోసపూరిత కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెప్పాలంటే లోక్‌సభ ఎన్నికలో కారు గుర్తుకు ఓటు వేస్తే తప్పా ఆగం అయిన బతుకులు బాగుపడుతాయని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, పీఏసీఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని ధర్మాపురంలో కారు గుర్తుకు ఓటు వేసి కంచర్ల కృష్ణారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నాతాల జానకిరాంరెడ్డి, పరెడ్డి సీతారాంరెడ్డి, అనంతుల శ్రీనివాస్‌గౌడ్, నెమ్మాది నగేశ్, దొంగరి లింగస్వామి, బొలికొండ లింగయ్య, నర్సిరెడ్డి, నాగరాజు, రాధాకృష్ణ, వెంకన్న, శ్రీనివాసాచారి, పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : ధర్మాపురంలో కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న సీతారాంరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు

క్యామ మల్లేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

తిరుమలగిరి, మే 11 : బీఆర్ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ మండల నాయకులు తిరుమలగిరి 11వ వార్డులో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు వేల్పుల లింగయ్య, కో ఆప్షన్ సభ్యుడు ఏంగోజు గోవిందమ్మ, రవీందర్, నాని, రాములు, గట్టయ్య, నరేశ్, మహేశ్, జాహెద్ అలీ, వీరేశ్, లింగస్వామి, విజయ్, కొమరమల్లు పాల్గొన్నారు.

షేవింగ్ చేస్తూ ఓటు అభ్యర్థన

తుంగతుర్తి : మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తడకమళ్ల రవికుమార్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నాగారం : మండలంలోని మామిడిపల్లి, నరసింహులగూడెం, నాగారం బంగ్లా, లక్ష్మాపురం, మాచిరెడ్డిపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి అభ్యర్థి క్యామ మల్లేశ్‌యాదవ్‌ను గెలిపించాలని కోరుతూ పార్టీ మండలాధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు గుండగాని అంబయ్య, దోమల బాలమల్లు, కేశగాని అంజయ్య, పొదిల రమేశ్, చిల్లర చంద్రమౌళి, ఈదుల కిరణ్‌కుమార్, మహేందర్, సత్తిరెడ్డి, సుధాకర్ రెడ్డి, తరాల ఆంజనేయులు, సైదులు, కృష్ణ, నవీన్, హరిసింగ్, సోమిరెడ్డి, నర్సయ్య, శ్రీనివాస్, కృష్ణయ్య పాల్గొన్నారు.

నూతనకల్ : బీఆర్ఎస్సే తెలంగాణకు శ్రీరామరక్ష అని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మున్న మల్లయ్య అన్నారు. మండల కేంద్రంతో పాటు తాళ్లసింగారం, వెంకేపల్లి, చిల్పకుంట్ల, మిర్యాల, నూతనకల్, మాచనపల్లి, లింగంపల్లి, బిక్కుమళ్ల గ్రామాల్లో బీఆర్ఎస్ మండల నాయకులు కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. కార్యక్రమంలో నాయకులు బత్తుల సాయిల్‌గౌడ్, ఎంపీటీసీ గాడ్దుల రజితాలింగరాజు, చూడి లింగారెడ్డి, మున్న లింగయ్య, బిక్కి బుచ్చయ్య, కొంపెల్లి రాంరెడ్డి, బత్తుల విజయ్‌కుమార్, బత్తుల విద్యాసాగర్, మహేశ్వరం మల్లికార్జున్, పులుసు లింగ మల్లయ్య, పులుసు వెంకన్న పాల్గొన్నారు.

అర్వపల్లి: బీఆర్ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌యాదవ్ గెలుపునకు కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు గుండగాని సోమేశ్‌గౌడ్, జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ అన్నారు. మండల పరిధిలోని కొమ్మాలలో ఇంటింటి ఎన్నికల ప్రచారంలో మాట్లాడారు. నాయకులు, కార్యకర్తలు బూత్ స్థాయిలో కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు బొడ్డు రామలింగయ్య, తాడూరి రామకోటి, గడ్డం వెంకన్న, వెంకట్, సైదులు, సంపత్, నర్సిరెడ్డి, రమేశ్, సురేందర్, నరసింహ, కృష్ణ, వెంకన్న పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ : జడ్పీటీసీ సైదిరెడ్డి

హుజూర్‌నగర్ రూరల్ : తెలంగాణ ప్రజలను మోసం చేసి అధికారంలోనికి వచ్చిన కాంగ్రెస్‌కు లోక్‌సభ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి అన్నారు. మండలంలోని అమరవరం, గోపాలపురం, వేపలసింగారంలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గెలుపును కోరుతూ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుజ్జుల సుజాతాఅంజిరెడ్డి, మాజీ పీఏసీఎస్ ఛైర్మన్ కామిశెట్టి వెంకటేశ్వర్లు, నాయకులు లింగారెడ్డి, సైదులు, మట్టారెడ్డి, గురువారెడ్డి పాల్గొన్నారు.

మేళ్లచెర్వు : లోక్‌సభ ఎన్నికల ప్రచారం చివరి రోజు శనివారం మండల పరిధిలోని రామాపురం గ్రామంలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని గెలిపించాలని కోరుతూ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పాలేటి రామారావు, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొట్టె నరసింహారావు, మాజీ ఎంపీటీసీ వీరకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కంచర్ల గెలుపునకు విస్తృత ప్రచారం

పాలకవీడు : బీఆర్ఎస్ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గెలుపు కోసం పార్టీ మండలాధధ్యక్షుడు కిష్టిపాటి అంజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి రవినాయక్ మండలంలోని పలు గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. పదవులు అనుభవించిన నాయకులు బీఆర్ఎస్ పార్టీని వీడినా కార్యకర్తలు అధైర్య పడకుండా గ్రామ గ్రామానా మొక్కవోని ధైర్యంతో ప్రచారం నిర్వహించినట్లు అంజిరెడ్డి తెలిపారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు యరెడ్ల సత్యనారాయణరెడ్డి, తాటికొండ వెంకట్‌రెడ్డి, పసుసులేటి సైదులు, మంద నాగయ్య, రామారావు, అశోక్‌నాయక్, రాజశేఖర్, వెంటేశ్వర్లు, సతీశ్, లక్ష్మీనారాయణ, భద్రు పాల్గొన్నారు.

గరిడేపల్లి : బీఆర్ఎస్ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మండల వ్యాప్తంగా పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమాల్లో మండలాధ్యక్షుడు గుగులోతు కృష్ణానాయక్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి, మండల మాజీ అధ్యక్షుడు జోగు అరవిందరెడ్డి, నాయకులు రాం సైదులు, కీత జ్యోతీరామారావు, ఎంపీటీసీలు కడియం స్వప్నావెంకట్‌రెడ్డి, మేకల ప్రవంతీశోభన్‌బాబు, చామకూరి అంజి, ఎంపీటీసీ-2 రాం మల్లమ్మ, వెంకటేశ్వర్లు, గండ్ర సైదిరెడ్డి, వినోద్, సత్తయ్య పాల్గొన్నారు.

ఆత్మకూర్.ఎస్ : నెమ్మికల్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



తిరుమలగిరి : మున్సిపాలిటీలోని 11వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



తుంగతుర్తి : మండల కేంద్రంలో షేవింగ్ చేస్తూ ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నాగారం : మామిడిపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య

నూతనకల్ : మండల కేంద్రంలో బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను గెలిపించాలని ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అర్వపల్లి : కొమ్మాల ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ శ్రేణులు

కోదాడ రూరల్ : గణపవరంలో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

అనంతగిరి : మొగలాయికోటలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

హుజూర్‌నగర్ రూరల్ : అమరవరంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మేళ్లచెర్వు : రామాపురంలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

పాలకవీడు : బొత్తలపాలెంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కిష్టిపాటి అంజిరెడ్డి

గరిడేపల్లి : గడ్డిపల్లిలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ప్రజా విశ్వాసం కోల్పోయిన జాతీయ పార్టీలు

● బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఒంటెద్దు నర్సింహారెడ్డి

నేరేడుచర్ల, మే 11 : కాంగ్రెస్, బీజేపీ పార్టీలు చేస్తున్న మోసపూరిత ప్రకటనలను ప్రజలు నమ్మె స్థితిలో లేరని, వారికి పార్లమెంట్ ఎన్నికల్లో తగిన గుణపాఠం తప్పదని హుజూర్‌నగర్ నియోజకవర్గ పార్లమెంట్ ఎన్నికల సమన్వయ కమిటీ ఇన్‌చార్జి ఒంటెద్దు నర్సింహారెడ్డి అన్నారు. శనివారం స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ 13న జరుగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో 10 నుంచి 12 స్థానాల్లో బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థులు గెలువబోతున్నట్లు ప్రముఖ సర్వే సంస్థ అధినేత సునీల్ కనుగోలు తేల్చి చెప్పారన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు గెలిస్తేనే పార్లమెంట్‌లో తెలంగాణ ప్రయోజనాల కోసం కొట్లాడుతారని, అందుకోసం కారు గుర్తుకే ఓటు వేసి గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.



ఇంతియాజ్‌కు గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఒంటెద్దు నర్సింహారెడ్డి

బీఆర్ఎస్‌లోకి ఇంతియాజ్

ఆల్ ఇండియా ఫెడరల్ బ్లాక్ ప